నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
04.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

## భారత్‌లో క్వాడ్ సదస్సు

క్వాడ్ శిఖరాగ్ర సమావేశం-2025 భారతదేశంలో జరుగుతుందని క్వాడ్ విదేశాంగ మంత్రులు ప్రకటించారు. 2024లో ఈ సదస్సు భారత్‌లో జరగాల్సి ఉన్నా అప్పటి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ దాన్ని అమెరికాలోని విల్మింగ్టన్‌లో నిర్వహించారు. హిందూ మహా సముద్రంలో 2004 సునామీ నేపథ్యంలో మానవతా సాయం, విపత్తు నిర్వహణ కోసం క్వాడ్ ఏర్పడింది. 2007లో నాటి జపాన్ ప్రధాని షింజో అబే దీన్ని ప్రారంభించారు. ఇప్పటివరకు జరిగిన సదస్సులు.. తొలి సదస్సు 2021 (వీడియో కాన్ఫరెన్స్), రెండో సదస్సు 2021 (అమెరికా, వాషింగ్టన్ డీసీ), మూడో సదస్సు 2022 (వీడియో కాన్ఫరెన్స్), నాలుగో సదస్సు 2022 (జపాన్, టోక్యో), ఐదో సదస్సు 2023 (జపాన్, హిరోషిమా), ఆరో సదస్సు 2024 (అమెరికా, విల్మింగ్టన్), ఏడో సదస్సు 2025, న్యూఢిల్లీలో జరగనుంది. భారత్, అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్ క్వాడ్ సభ్య దేశాలు. క్వాడ్ ప్లస్ దేశాలు దక్షిణ కొరియా, న్యూజిలాండ్, వియత్నాం.

# ‘బేటీ బచావో బేటీ పఢావో’ కార్యక్రమాన్ని ఎందుకు ప్రవేశపెట్టారు?

### జనవరి 22 తరువాయి..

**పిల్లల లింగ నిష్పత్తి అధికంగా ఉన్న రాష్ట్రాలు**
1) అరుణాచల్‌ప్రదేశ్- 972
2) మేఘాలయ- 970
3) మిజోరం- 970
4) ఛత్తీస్‌గఢ్- 969

**అధికంగా ఉన్న కేంద్రపాలిత ప్రాంతాలు**
1) అండమాన్, నికోబార్- 968
2) పుదుచ్చేరి- 967
3) దాద్రానగర్ హవేలి- 926
4) లక్షద్వీప్- 911

**అల్పంగా ఉన్న రాష్ట్రాలు**
1) హర్యానా- 834
2) పంజాబ్- 846
3) జమ్మూ కశ్మీర్- 862
4) రాజస్థాన్- 888

**అల్పంగా ఉన్న కేంద్రపాలిత ప్రాంతాలు**
1) ఢిల్లీ- 871
2) చండీగఢ్- 880
3) డామన్ డయ్యూ- 904

- పిల్లల నిష్పత్తి అధికంగా ఉన్న జిల్లా- స్పితి (హిమాచల్‌ప్రదేశ్)- 1013
- పిల్లల నిష్పత్తి అల్పంగా ఉన్న జిల్లా- జజ్జర్ (హర్యానా)- 774
- దేశంలో లింగ నిష్పత్తిని పెంచేందుకు 2015, జనవరి 22న కేంద్ర ప్రభుత్వం ‘బేటీ బచావో బేటీ పఢావో’ కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టింది.
- మొత్తం జనాభాలో 0-6 సంవత్సరాల వయసు ఉన్న పిల్లల జనాభా శాతం 13.6, జనాభా 16.45 కోట్లు.

**0-6 ఏండ్ల బాలబాలికలు అధికంగా ఉన్న రాష్ట్రాలు**
1) ఉత్తరప్రదేశ్- 3.07 కోట్లు
2) బీహార్- 1.91 కోట్లు
3) మహారాష్ట్ర- 1.33 కోట్లు

**0-6 ఏండ్ల బాలబాలికలు అల్పంగా ఉన్న రాష్ట్రాలు**
1) సిక్కిం- 61 వేలు
2) గోవా- 1.44 లక్షలు
3) మిజోరం- 1.68 లక్షలు

**వయసుల వారీగా వర్గీకరణ**
- జనాభా వయసు కూర్పు విశ్లేషణ దేశంలోని మొత్తం జనాభాకు శ్రమశక్తి నిష్పత్తిని నిర్ణయిస్తుంది.
- దేశంలో శ్రామిక జనాభా వయసు 15-59 సంవత్సరాలుగా పరిగణిస్తున్నారు. ఈ వయసు వారు 2011 జనాభా లెక్కల ప్రకారం 62.5 శాతం ఉన్నారు.
- 0-14 మధ్య వయసు గలవారు జనాభాలో 29.5 శాతం ఉన్నారు.
- 60 ఏళ్ల పైబడిన వృద్ధులు జనాభాలో 8 శాతం ఉన్నారు.

**ఆయుఃప్రమాణం**
- ఒక దేశ జనాభా ఆయుఃప్రమాణం లేదా ఆయుర్దాయం అనేది ఆ దేశ ప్రజల సగటు జీవితాన్ని సూచిస్తుంది.
- స్వాతంత్ర్యానికి పూర్వం దేశ ఆయుర్దాయం చాలా తక్కువ ఉండేది. 1921లో ఆయుర్దాయం 19.4 సంవత్సరాలు ఉండగా, 1931 నాటికి 26.9 సంవత్సరాలకు పెరిగింది.
- 1991లో 59, 2001లో 63 సంవత్సరాలకు పెరిగింది.
- 2011 ప్రకారం దేశ ఆయుర్దాయం 67.01 సంవత్సరాలకు పెరిగింది. మహిళలు, పురుషుల ఆయుర్దాయం వరుసగా 68.33, 65.8 సంవత్సరాలుగా నమోదైంది.

**షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ)**

| సంవత్సరం | జనాభా | పురుషులు | స్త్రీలు |
|---|---|---|---|
| 2001 | 16.66 కోట్లు | 8.61 కోట్లు | 8.05 కోట్లు |
| 2011 | 20.14 కోట్లు | 10.35 కోట్లు | 9.79 కోట్లు |

- దేశ జనాభాలో ఎస్సీ జనాభా శాతం- 16.6
- దేశంలో ఎస్సీ జనాభా- 20.14 కోట్లు
- ఎస్సీ జనాభా అత్యధికంగా ఉన్న రాష్ట్రాలు- 1) ఉత్తరప్రదేశ్ 2) పశ్చిమబెంగాల్
- ఎస్సీ జనాభా అత్యల్పంగా ఉన్న రాష్ట్రాలు- 1) మిజోరం 2) మేఘాలయ 3) గోవా



**ఎస్సీ జనాభా శాతం అత్యధికంగా ఉన్న రాష్ట్రాలు**
1) పంజాబ్- 35.9
2) హిమాచల్‌ప్రదేశ్- 25.2
3) పశ్చిమబెంగాల్- 23.5
4) ఉత్తరప్రదేశ్- 20.7

**ఎస్సీ జనాభా శాతం అల్పంగా ఉన్న రాష్ట్రాలు**
1) మిజోరం- 0.1 2) మేఘాలయ- 0.6
3) గోవా- 1.6

- ఎస్సీ జనాభా అధికంగా ఉన్న కేంద్రపాలిత ప్రాంతం- చండీగఢ్ (17.5 శాతం)
- ఎస్సీ జనాభా అల్పంగా ఉన్న కేంద్రపాలిత ప్రాంతం- దాద్రానగర్ హవేలి (1.9 శాతం)
- ఎస్సీ జనాభా అధికంగా ఉన్న జిల్లా- కూచ్ (బీహార్, 50.1 శాతం)
- ఎస్సీ జనాభా అల్పంగా ఉన్న జిల్లా- లాంగ్‌త్లాయి (లాంగ్‌ట్లై) (మిజోరం, 0.0 శాతం)
- ఎస్సీ జనాభా లేని రాష్ట్రాలు- నాగాలాండ్, అరుణాచల్‌ప్రదేశ్
- ఎస్సీ జనాభా లేని కేంద్రపాలిత ప్రాంతాలు- అండమాన్, నికోబార్ దీవులు, లక్షద్వీప్

**షెడ్యూల్డ్ కులాలు (ఎస్టీ)**

| సంవత్సరం | జనాభా | పురుషులు | స్త్రీలు |
|---|---|---|---|
| 2001 | 8.43 కోట్లు | 4.26 కోట్లు | 4.17 కోట్లు |
| 2011 | 10.43 కోట్లు | 5.24 కోట్లు | 5.19 కోట్లు |

- దేశ జనాభాలో ఎస్టీ జనాభా శాతం- 8.6
- దేశ జనాభాలో ఎస్టీ జనాభా- 10.43 కోట్లు

**ఎస్టీ జనాభా అధికంగా ఉన్న రాష్ట్రాలు**
1) మధ్యప్రదేశ్ 2) మహారాష్ట్ర
3) ఒడిశా 4) రాజస్థాన్

- ఎస్టీ జనాభా అల్పంగా ఉన్న రాష్ట్రాలు- 1) గోవా 2) సిక్కిం

**ఎస్టీ జనాభా శాతం అధికంగా ఉన్న రాష్ట్రాలు**
1) మిజోరం- 94.4
2) నాగాలాండ్- 86.5
3) మేఘాలయ- 86.1
4) అరుణాచల్‌ప్రదేశ్- 68

**ఎస్టీ జనాభా శాతం అల్పంగా ఉన్న రాష్ట్రాలు**
1) ఉత్తరప్రదేశ్- 0.6 2) తమిళనాడు- 1.1
3) బీహార్- 1.3 4) కేరళ- 1.5

- ఎస్టీలు అధికంగా ఉన్న జిల్లా- సెర్చిప్ (మిజోరం), 98.1 శాతం
- ఎస్టీలు అల్పంగా ఉన్న జిల్లా- హత్రస్ (ఉత్తరప్రదేశ్), 0.01 శాతం

**జాతుల పరంగా దేశ జనాభా**
- శారీరక లక్షణాల ఆధారంగా దేశ జనాభా 6 జాతులు.

1) **నీగ్రిటోలు**
- దేశంలోకి తొలిసారి వలసవచ్చిన జాతి.
- ఈ లక్షణాలు గల భారతీయులు అండమాన్ అండ్ నికోబార్ దీవుల్లోని గిరిజన తెగలు, కేరళలోని ‘పులియాన్స్’ అనే గిరిజన తెగలు నీగ్రిటాయిడ్ జాతికి చెందినవారు.

2) **ప్రొటో ఆస్ట్రలాయిడ్స్**
- ఎత్తు విషయంలో తప్ప మిగిలిన అన్ని విషయాల్లో నీగ్రిటాయిడ్ లక్షణాలుంటాయి.
- ప్రస్తుతం ఈ జాతి లక్షణాలు మధ్య భారతదేశంలోని గిరిజన తెగల్లో కనిపిస్తాయి.

3) **మెడిటరేనియన్‌లు (ద్రవిడులు)**
- ఈ జాతి సంతతిని వ్యతిరేక భారతీయులుగా పిలుస్తారు.
- ప్రస్తుతం దక్షిణ భారతదేశం నివసించే భారతీయుల్లో ఈ జాతి లక్షణాలు స్పష్టంగా ఉంటాయి.
- వీరితో సింధూ ప్రజల సంతతిగా భావిస్తారు.

4) **బ్రాకీసెఫాలస్ (వెడల్పాటి తల)**
- వెడల్పాటి తల గల మానవజాతి.
- మహారాష్ట్ర, గుజరాత్‌లోని మార్వాడీలు.
- కేరళలోని నంబూద్రి బ్రాహ్మణులు, నయనార్ క్షత్రియులు.

5) **మంగోలాయిడ్‌లు**
- అసోం, మేఘాలయ, సిక్కిం వంటి ఈశాన్య రాష్ట్రాల్లో ఈ జాతి లక్షణాలున్న వారు ఉన్నారు.

6) **నార్డిక్స్ (ఆర్యన్స్)**
- దేశానికి చివరగా వలసవచ్చిన జాతిగా వీరిని పేర్కొంటారు.
- దేశ వాయవ్య ప్రాంతంలో ఈ జాతుల వారు ఉన్నారు.

**మతాలవారీగా జనాభా**
- 2011 జనగణనలో 121.9 కోట్ల దేశ జనాభాలో హిందువులు 96.63 కోట్లు (79.8 శాతం) ఉన్నారు.
- మొత్తం జనాభాలో 2001 నుంచి 2011 నాటికి హిందూ జనాభా శాతం 0.7 శాతం తగ్గింది.
- స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత హిందూ జనాభా శాతం 80 కంటే తక్కువగా నమోదు కావడం ఇదే ప్రథమం.
- 2001 నుంచి 2011 మధ్య ముస్లింల జనాభా 13.5 శాతం నుంచి 14.23 శాతానికి పెరిగింది. పెరిగిన శాతం 0.8
- ఈ ముస్లిం జనాభా 13.8 కోట్ల (2001) నుంచి 17.2 కోట్ల (2011)కు పెరిగింది.
- క్రైస్తవులు 2001 నుంచి 2011 మధ్య 2.4 నుంచి 2.7 కోట్లకు పెరిగారు.
- సిక్కుల సంఖ్య 2001 నుంచి 2011 మధ్య 1.9 కోట్ల నుంచి 2 కోట్లకు పెరిగింది.
- బౌద్ధుల సంఖ్య 2001 నుంచి 2011 మధ్య 0.80 కోట్ల నుంచి 0.84 కోట్లకు పెరిగింది.
- జైనుల సంఖ్య 2001 నుంచి 2011 మధ్య 0.4 నుంచి 0.44 కోట్లకు పెరిగింది
- ఇతర మతాలవారు 2001 నుంచి 2011 మధ్య 0.66 నుంచి కోటికి పెరిగింది.
- ఇతరుల్లో జొరాస్ట్రియన్లు, మతాన్ని ప్రకటించనివారు, మతాలతో సంబంధంలేని గిరిజన సమూహాలవారు ఉన్నారు.
- దేశంలో ముస్లింలు జమ్మూ కశ్మీర్ (లడఖ్‌తో సహా), లక్షద్వీప్‌లలో మెజారిటీ ప్రజలుగా ఉన్నారు.
- అలాగే అసోం, కేరళ, పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్‌లో అధికంగా ముస్లిం జనాభా ఉంది.
- క్రైస్తవులు నాగాలాండ్, మేఘాలయ, మిజోరంలో మెజారిటీగా ఉన్నారు.
- సిక్కులు పంజాబ్‌లో మెజారిటీగా ఉన్నారు.
- బౌద్ధులు సిక్కింలో అత్యధికంగా 26.4 శాతం ఉన్నారు.
- జైనులు అధిక సంఖ్యలో ఉన్న మహారాష్ట్ర (1.3 శాతం), రాజస్థాన్ (1.2 శాతం)లో ఉన్నారు.
- మతాలతో సంబంధం లేనివారు అత్యధికంగా గోవాలో ఉన్నారు.

**మతాలవారీగా జనాభా శాతం, సంఖ్య, వృద్ధిరేటు**
హిందువులు - 79.8 శాతం -96.6 కోట్లు - 16.8 శాతం
ముస్లింలు - 14.2 శాతం - 17.2 కోట్లు - 24.6 శాతం
క్రైస్తవులు - 2.3 శాతం - 2.7 కోట్లు - 15.5 శాతం
సిక్కులు - 1.7 శాతం - 2 కోట్లు - 8.4 శాతం
బౌద్ధులు - 0.7 శాతం - 0.8 కోట్లు - 6.1 శాతం
జైనులు - 0.4 శాతం - 0.4 కోట్లు - 5.4 శాతం
ఇతరులు - 0.7 శాతం - కోటి -

**మతాలవారీగా వివిధ దేశాల్లో జనాభా (ఎక్కువగా)**
1) క్రైస్తవులు- అమెరికా, బ్రెజిల్
2) ముస్లింలు- ఇండోనేషియా, పాకిస్థాన్
3) హిందువులు- భారతదేశం, నేపాల్
4) బౌద్ధులు- చైనా, జపాన్

- దేశ జనాభాలో వృద్ధి రేటు 17.7 శాతం కంటే ముస్లిం జనాభా వృద్ధి రేటు 24.6 శాతం అత్యధికంగా ఉంది.
- తక్కువ జనాభా వృద్ధిరేటు- జైనులు
- 2001 ప్రకారం అసోంలో భారీగా ముస్లిం జనాభా 30.9 శాతం ఉండగా 2011 నాటికి 34.2 శాతానికి పెరిగింది.
- 2011 ప్రకారం పశ్చిమబెంగాల్ ముస్లిం జనాభా 25.2 శాతం నుంచి 27 శాతానికి పెరిగింది. కారణం బంగ్లాదేశ్ నుంచి వలసలు రావడం.
- హిందూ జనాభా అధికంగా గల రాష్ట్రం- ఉత్తరప్రదేశ్
- శాతం పరంగా హిందూ జనాభా అధికంగా గల రాష్ట్రం- హిమాచల్‌ప్రదేశ్ (95 శాతం)
- హిందూ జనాభా తక్కువగా గల రాష్ట్రం- మిజోరం
- హిందూ జనాభా శాతం పరంగా చివరిగా ఉన్న రాష్ట్రం- మిజోరం (2.7 శాతం)
- ముస్లిం జనాభా అధికంగా ఉన్న రాష్ట్రం- ఉత్తరప్రదేశ్
- ముస్లిం జనాభా శాతం పరంగా మొదటి స్థానంలో ఉన్న రాష్ట్రం- జమ్మూ కశ్మీర్ (68 శాతం)
- ముస్లిం జనాభా తక్కువగా ఉన్న రాష్ట్రం- సిక్కిం
- ముస్లిం జనాభా, శాతం పరంగా అధికంగా ఉన్న కేంద్ర పాలిత ప్రాంతం- లక్షద్వీపు (95 శాతం)
- క్రైస్తవ జనాభా అధికంగా ఉన్న రాష్ట్రం- కేరళ
- క్రైస్తవ జనాభా తక్కువగా ఉన్న రాష్ట్రం- హిమాచల్‌ప్రదేశ్
- క్రైస్తవ జనాభా శాతం పరంగా మొదటి స్థానం- నాగాలాండ్ (87.9 శాతం)
- క్రైస్తవ జనాభా శాతం పరంగా చివరి స్థానం- హిమాచల్‌ప్రదేశ్ (0.1 శాతం)
- సిక్కుల జనాభా, శాతం ఎక్కువగా ఉన్న రాష్ట్రం- పంజాబ్
- బౌద్ధుల జనాభా అధికంగా ఉన్న రాష్ట్రం- మహారాష్ట్ర
- బౌద్ధుల జనాభా శాతం పరంగా అధికంగా ఉన్న రాష్ట్రం- సిక్కిం (28 శాతం)
- బౌద్ధుల జనాభా అల్పంగా ఉన్న రాష్ట్రం- గోవా
- జైనుల జనాభా, శాతం పరంగా అధికంగా ఉన్న రాష్ట్రం- మహారాష్ట్ర
- జైనులు, బౌద్ధులు ఏ రాష్ట్రంలోనూ మెజారిటీ ప్రజలుగా లేరు.
- అక్షరాస్యత పరంగా మొదటి స్థానంలోని మతం- జైనులు (86.7 శాతం)
- అక్షరాస్యత పరంగా చివరి స్థానంలోని మతం- ముస్లిం (58 శాతం)
- లింగ నిష్పత్తిలో మొదటి స్థానంలోని మతం- క్రైస్తవులు (1009)
- లింగ నిష్పత్తిలో చివరి స్థానంలోని మతం- సిక్కులు (893)
- వృద్ధిరేటులో మొదటి స్థానంలోని మతం- ముస్లిం (24.6 శాతం)
- వృద్ధిరేటులో చివరి స్థానంలోని మతం- జైనులు (5.4 శాతం)
- భారత్‌లో మొదటిసారి కులాల వారి జనాభా వివరాలు సేకరించిన గణన- 1931
- దేశ జనాభాలో మైనారిటీ మత ప్రజల వాటా- 18.3 శాతం
- నాగాలాండ్, మిజోరం, పంజాబ్, మేఘాలయ, జమ్మూ కశ్మీర్, అరుణాచల్‌ప్రదేశ్, లక్షదీవుల్లో హిందువులు మైనారిటీలుగా ఉన్నారు.
- పట్టణాల కంటే గ్రామాల్లోనే హిందూ జనాభా శాతం అధికం.
- పంజాబ్‌లో 57.69 శాతం సిక్కు జనాభా ఉంది.

జీ గిరిధర్
సివిల్స్ ఫ్యాకల్టీ
ఉస్మానియా యూనివర్సిటీ
హైదరాబాద్,
9966330068

